


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం,4 మే 2025

8 పేజీలు


## సోమవారం మే 5వ తేదీన కలెక్టరేట్‌లో

# పిజిఆర్ఎస్ నిర్వహణ

“1100“టోల్ ఫ్రీ నెంబర్‌కు నేరుగా ఫిర్యాదు చెయ్యవొచ్చు
లేదా ఫిర్యాదు స్థాయి తెలుసుకోవచ్చు

-కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలు పరిష్కార కోసం “1100 మీకోసం కాల్ సెంటర్” ద్వారా ఫిర్యాదు నమోదు చేయుట మరియు నమోదైన మీ ఫిర్యాదు యొక్క స్థితిగతులు తెలుసుకో వచ్చునని, జిల్లా డివిజన్ మండల లో నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ యధావిధిగా సోమవారం మే 5 వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పిప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో అదే విధంగా డివిజన్, మునిసిపల్ ,మండల కేంద్రంలో ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ప్రజల నుంచి పీజీఆర్ఎస్ అర్జీలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు,జిల్లా, డివిజన్ మండల, మునిసిపల్ క్షేత్ర స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. ప్రజలు వ్యయ ప్రయసలు పడి ప్రభుత్వ కార్యాలయాలకు వొచ్చి ఫిర్యాదు చెయ్యకుండా “1100” టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా తమ సమస్యలను తెలియ చేయడం ద్వారా కూడా పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలియ చేశారు. మీకోసం ద్వారా నమోదు చేసిన ఫిర్యాదు యొక్క స్థితి తెలుసుకునే అవకాశం ఉందన్నారు.. సత్వర పౌర సేవలను పొందేందుకు ప్రభుత్వం అమలులోకి తీసుకుని వొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 9552300009ను తమ సెల్ ఫోన్లలో నిక్షిప్తం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే పలు పౌర సేవలు అందుబాటులో తీసుకుని రావడం జరిగిందనీ పేర్కొన్నారు. నీటి తీరువా,తదితర పన్నుల చెల్లింపులు కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా చెల్లించే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ పరమైన సేవలు అందుబాటులోకి రావడం వల్ల అధికారులు చూట్టు తిరిగే అవసరం లేకుండా మీ మొబైల్ ఫోన్ కే ఆయా సేవలు అందుబాటులోకి తీసుకుని రావడం విశేషం అన్నారు.

## ఉత్తమ విజయాలతో

# ఉజ్వల భవిష్యత్తు

- మహాత్మా గాంధీ జూనియర్ కాలేజీ విద్యార్థులకు మెమొంటోలు బహూకరణ- ఎమ్మెల్యే బండారు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** విద్యార్థిదశలో ఉత్తమఫలితాలు సాధించడం ద్వారాఉజ్వల భవిష్యత్ లభిస్తుంది అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.శనివారం వాడపాలెం క్యాంపు కార్యాలయంలో ఇంటర్‌ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించినఆత్రేయపురం మహాత్మా గాంధిజూనియర్ కళాశాల విద్యార్థులకుజ్ఞాపికలుఅందజేశారు.కళాశాల కరస్పాండెంట్ పి.ఎస్.రాజు ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన ఆత్రేయపురం మహాత్మా గాంధీ జూనియర్ కాలేజీ విద్యార్థులు మొదటి సంవత్సర ఎంపీసీ లో అధిక మార్కులు సాధించిన బి.కవిత (464), డి.పూజిత (463) లను, సీఈసీ లో 479 మార్కులు సాధించిన జి.మమతశ్రీ లను అలాగే ఇంటర్ రెండవ సంవత్సర విద్యార్థులలో 982 మార్కులు సాధించిన భూపతిరాజు ప్రియాంక,

- తరువాయి 2లో..

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

## చేసిన ఎమ్మెల్సీ నాగబాబు



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి సభ్యులు, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు చేతుల మీదుగా పిఠాపురంలోని గోకులం గ్రాండ్ లో నిర్వహించిన కార్యక్రమంలో 22 మంది లబ్దిదారులకు రూ. 16.38 లక్షలు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను శనివారంపంపిణీచేశారు.ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో నాగబాబు మాట్లాడుతూ... పిఠాపురం నియోజకవర్గం శాసన సభ్యులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతీ సందర్భంలో, ప్రతీ విషయంలో ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనతో ఉంటారని, కష్టాల్లో ఉన్నవారిని కాపాడుకోవాలనే మానవతా దృకృథంతో ఆలోచిస్తారని స్పష్టం చేశారు. ఉపముఖ్యమంత్రిపవన్‌కళ్యాణ్‌సిఫార్సుతో కేటాయించిన సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను లబ్ధిదారులకు, ప్రత్యేకంగా రూ.8లక్షలు ఎల్.ఓ.సీ.చెక్కును అందజేయడం జరిగిందని వెల్లడించారు.

- తరువాయి 2లో..

# జర్నలిస్టుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు జర్నలిస్టులే
- హెల్త్ కార్డులు పునరుద్దిస్తాం -జిల్లా స్థాయిలో హై పవర్ కమిటీ ఏర్పాటు చేస్తాం
- అర్హులైన వారికి అక్రిడేషన్లు ఇస్తాం - జర్నలిస్టుల స్థితి,గతులను మెరుగుపరుస్తాం - రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్








**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, రేయింబవళ్లు పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం, రక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, వారికి ప్రభుత్వపరంగా రావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మహాసభ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల అధ్యక్షుడు కే.స్వాతి ప్రసాద్ అధ్యక్షతన శనివారం రామచంద్రపురం లో జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని మంత్రి సుభాష్ మాట్లాడారు. తొలుత పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల స్థితి, గతులు మారేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, జర్నలిస్టుల రక్షణ కోసం జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో హైపవర్ కమిటీ ఏర్పాటు చేసి రక్షణ కల్పిస్తామన్నారు.అలాగే హెల్త్ కార్డులు పునరుద్ధించటంతో పాటు, అర్హులైన వారికి అక్రిడిటేషన్లు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజురాయితీ అందేలా కృషి చేస్తానన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయం ముఖ్యమంత్రి పరిశీలనలో ఉందని,త్వరలోనే ఇళ్ల స్థలాలు అందజేస్తామన్నారు.జర్నలిస్టుల కష్టాలు తనకుతెలుసని, సరేనా వేతనాలు లేకున్నా,కేవలం గౌరవంకోసం పనిచేసే జర్నలిస్టులు ఉన్నారన్నారు. జర్నలిస్టులు వాస్తవాలు రాయడంలో ముందుండాలని, కల్పితాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జర్నలిస్టుల ఆరోగ్య రక్షణ

- తరువాయి 2లో..

# ఎన్టీఆర్ కీర్తి పురస్కారాలు అందుకున్న పలువురు ప్రముఖులు





**తాడేపల్లిగూడెం/విజయవాడ,మేజర్‌న్యూస్ :** నందమూరి తారక రామారావు సినీ వజ్రోత్సవ వేడుకల సందర్భంగా పలు సేవా కార్యక్ర మాలు చేసిన ప్రముఖులకు విజయవాడలోని హెూటల్ ఐలాపురం నందు డాక్టర్ ఎన్టీఆర్ పురస్కారాలు ప్రధానోత్సవం చేశారు. ఫిలాంత్రోపిక్ సొసైటీ ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుక సందర్భంగా ఎన్టీఆర్ కీర్తి పురస్కారం అవనిగడ్డ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్, రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి,పట్టణ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్‌కి, మాజీ కౌన్సిలర్, కళామతల్లి ముద్దుబిడ్డ,



సంఘసంస్కర్త కొల్లి రమావతికి, ఉంగుటూరు నియోజకవర్గం కైకరం గ్రామానికి చెందిన ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, సేవ తత్పరుడుగా అనేక సన్మాన సత్కారాలు గ్రహించిన అవార్డు గ్రహీత కోన శ్రీనివాసరావు కు డాక్టర్ ఎన్టీఆర్ కీర్తి పురస్కారం ప్రదానం చేశారు. తెలుగుదేశం పార్టీలో అవిరళాల కృషి చేసి, నిరంతర ప్రజాసేవ నిబద్ధత కలిగిన వ్యక్తిగా గొర్రెల శ్రీధర్‌కు పురస్కారం లభించింది. కళా రంగంలో విశేష కృషి చేస్తూ ముందుకు సాగుతున్న కొల్లి రమావతికి ఈ అవార్డును ప్రధానం చేశారు. కోట్లాది రూపాయలు కరోనాకాలం ముందు తర్వాత పేదలకు గ్రామానికి అనేక సేవలు చేస్తున్న సేవా తత్పరుడిగా కోన శ్రీనివాసరావుకి ఈ అవార్డును బహుకరించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఉంగుటూరు నియో జక వర్గాలకు చెందిన ప్రముఖులు శ్రీధర్ మిత్ర బృం దం, కోన శ్రీనివాస అభిమానులు ఈ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, బొలిశెట్టి శ్రీనివాస్,తాడేపల్లిగూడెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వలవల మల్లికార్జునరావు(బాబ్జి) కూటమి నాయకులు ,కార్యకర్తలు పలువురు ప్రముఖులు శ్రీధర్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బేతిరెడ్డి ఉదయ వెంకట భాస్కర్ రెడ్డి,బడిగంటి అప్పారావు,చిన్నం చిన్న వెంకటరెడ్డి, కూనిరెడ్డి ప్రసాద్, నల్లమిల్లి ప్రసాద్ రెడ్డి, బొబ్బిలి కోటేశ్వరరావు,చిన్నం పెద్ద వెంకటరెడ్డి, దేశంశెట్టి ఏసు ప్రసాద్ సిరికి యేసుబాబు, సత్తి ఏసురెడ్డి తదితరులు గజమాలతో సత్కరించారు.

# మరణించిన బాలుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నాయకర్



**మొగల్తూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని కె.పి.పాలెం (నార్త్) గ్రామానికి చెందిన గుబ్బల వారి పాలెంలో నివసించే గూడపాటి బాపనయ్య కుమారుడు గూడపాటి యశ్వంత్ (13)గత మూడు నెలలుగా కిడ్నీలు పని చేయకపోవడం వల్ల విజయవాడలోని ఎన్.ఆర్.ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. సందర్భంలో ఇటీవల మరణించాడు. శనివారంప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ బాధిత కుటుంబాన్ని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులకుధైర్యం చెప్పి, ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన విప్ నాయకర్,ఎమ్మెల్యే అంజిబాబు





**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అభివృద్ధి పనులకు భూమి పూజ ప్రారంభోత్సవాలు చేశారు. భీమవరం నియోజకవర్గం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, (అంజిబాబు) తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజులుపాల్గొనిపనులను ప్రారంభించారు. ఎల్.బి.చెర్ల పంచాయతీలో 16లక్షలతో నిర్మించిన అంగన్వాడీ పాఠశాల భవనం,చిల్లపాలెం,లో10లక్షలతోనిర్మించినకాంక్రీట్ రోడ్డు ప్రారంభించారు .కొప్పర్రు గ్రామం వినాయకుని గుడి సమీపంలో 12 లక్షలతో అంగన్వాడీ పాఠశాల భవనం, కొప్పర్రు పంచాయతీ పరిధిలో మూడు ప్రదేశాల్లో కొత్త అంగన్వాడీ భవనాలు 36లక్షలతో నిర్మించారు. పీతలవాని గరువులో 12 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనం కొప్పర్రు గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో 40 లక్షలతో నిర్మించిన సిసి రోడ్ల,కొప్పర్రు పి.డబ్ల్యూ.ఎస్ స్కీమ్ దగ్గర జల జీవన్ మిషన్ నిధులు 86 లక్షలతో అభివృద్ధి పనులు బొమ్మిడి నాయకర్,పులపర్తి అంజిబాబు,పొత్తూరి రామరాజులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చే దిశగా ముఖ్యమైన పనులు చేపట్టామన్నారు. ప్రభుత్వ సంకల్పంతో ప్రజల నిత్య జీవితాన్ని మెరుగుపర్చేలా ఈ పనులు చేపట్టడం జరగడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మైలబత్తుల సోనీ, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, ఆకన చంద్రశేఖర్, పోలిశెట్టి శ్రీనివాస్, వాతాడి ఉమా ,వలవల నాని, ప్రత్తి లక్ష్మీ సంపూర్ణ , రావూరి సురేష్, మైల వసంతరావు, కటకం శెట్టి సంజీవరావు, నిప్పులేటి తారకరామారావు నియోజవర్గ జనసేన,టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తమ విజయాలతో ఉజ్వల భవిష్యత్తు

మొదటిపేజి తరువాయి

సిఈసిలో 936 మార్కులు సాధించిన కొటారి నాగేశ్వరిలకు జ్ఞాపికలు అందజేసి అభినందించారు. భవిష్యత్‌లో మరిన్నిఉత్తమ ఫలితాలు సాదించాలని విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బీవీఆర్ మరియు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ నాగబాబు

మొదటిపేజి తరువాయి

ఈకార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గం ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాస్, మాజీ శాసన సభ్యులు పెండెం దొరబాబు,స్థానిక నాయకులు,జన సైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మొదటిపేజి తరువాయి

కోసం రామచంద్రపురంలో త్వరలోనే రామచంద్రపురంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఐజేయు జాతీయ కార్యదర్శి డిసోమసుందర్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు వేతన చట్టం అమలు చేయాలని, దాడులు జరగకుండా పటిష్ట రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడుల విషయమై ప్రపంచంలోని 180దేశాల్లో పోలిస్తే మనదేశం 151వస్థానంలో ఉండడం బాధాకరమన్నారు.జర్నలిస్టుల వేతనచట్టం 1955లో తీసుకొ చ్చినప్పటికీ నేటికీ అమలు కాలేదన్నారు. ఏపీడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు మాట్లాడుతూ జర్నలిస్టుల రక్షణ కోసం పాలక పక్షాలు కృషిచేసి చత్తీస్గడ్‌రాష్ట్రతరహా చట్టాలుతీసుకురావాలన్నారు. జర్నలిస్టులకు వృత్తి భద్రత,కనీస వేతనాలు అమలుచేయాలన్నారు.ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు కే స్వాతి ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టుల పక్షాన నిలబడి, అన్ని విధాలుగా సహకరిస్తున్న మంత్రి సుభాష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడంపట్ల మంత్రి సుభాష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ఏపీయూడబ్ల్యూజే కోనసీమ జిల్లా రామ చంద్రపురం శాఖ ఆధ్వర్యంలో మంత్రి సుభాష్ ను ఘనంగా గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మండేలా శ్రీరామమూర్తి, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఎంపీపీ అంబటి భవాని, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

**– వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్:** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసి యున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్బంగా కార్య నిర్యాణాధికారి వడ్డి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనంటికెట్ల ద్వారా రూ.2,26,010/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.54 ,827/-లు, కేశఖండన ద్వారా రూ.12,560/-, తులాభారం ద్వారా రూ.6500/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.25,395/- మొత్తం రూ.3,19,442/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు.

వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వేదపండితులు, ఆలయసిబ్బంది, వేలాదిసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎన్‌బిఏ గుర్తింపునకు చేపట్టాల్సిన విధి విధానాలపై అవగాహన సదస్సు






**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె)కు త్వరలో నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్‌బిఏ) బృందం రానున్న దృష్ట్యా ది.03.05.2025 శనివారం సెనేట్ హాలు నందు అధ్యాపకులకు ఎన్‌బిఏ గుర్తింపునకు చేపట్టాల్సిన విధానాలు, అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ (ఓబిఈ)పై అవగాహన సదస్సు నిర్వహించారు. యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు వరంగల్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి వరంగల్) సిఎస్ఈ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా. టి.రమేష్ రీసోర్స్‌పర్సన్‌గా వ్యవహరించగా ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్, డైరెక్టర్‌లు, వైస్ ప్రిన్సిపాల్స్ విచ్చేశారు.ఈ సందర్భంగా ప్రొ.టి.రమేష్ ఎన్‌బిఏ గుర్తింపు పొందేం దుకు అవలంభించాల్సిన విధి విధానాలు, గుర్తింపు ప్రక్రియ, మార్గ దర్శకాలను అధ్యాపకులకు కూలంకుషంగా విశదీకరించారు. ముఖ్యంగా అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ (ఓబిఈ) యొక్క మార్గదర్శకా లను వివరి ంచి విద్యార్థులకు ఓబిఈపై ఎలా అవగాహన కల్పించాలో తెలియజే శారు. పూర్వపు ఎన్‌బిఏ నివేదికలో వచ్చిన ఫలితాలను, సూచనలను మెరుగుపర్చుకోవడానికి అవలంభించాల్సిన విధానాలను సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా మెరుగైన ర్యాంకు సాధించేందుకు తీసుకోవాల్సిన నిర్దేశాలను వివరించారు. ఈ నేపథ్యంలో అధ్యాపకులకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఎన్‌బిఏ ర్యాంకింగ్ సాధించేందుకు లక్ష్యాలను ఏర్పర్చుకుని వాటిని సాధించేందుకు ఎటువంటి కృషి చేయాలో తెలిపారు. మెరుగైన ఎన్‌బిఏ ర్యాంకు సాధించేందుకు అధ్యాపకుల యొక్క సమిష్టి కృషి చాలా అవసరమన్నారు. అలాగే నిర్దేశిత పాఠ్య ప్రణాళిక, బోధన, బోధనా పద్ధతులు, మూల్యాంకణం, అభ్యసన మొదలగువాటి రూపకల్పనపై అవగాహన పెంపొందించుకోవాలని అధ్యాపకులకు సూచించారు.

ప్రపంచీకరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు అన్ని విశ్వవిద్యాలయాలు ఎన్‌బిఏ, న్యాక్ గుర్తింపు పొందడం చాలా అవసరమని పేర్కొన్నారు. ఓబిఈ పద్ధతి ద్వారా విద్యార్థులు ఏ ఏ సబ్జెక్ట్‌లలో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని వారికి మెరుగైన శిక్షణా తరగతులు నిర్వహించి ఉత్తీర్ణతా శాతాన్ని పెంచుకోవాలని తెలిపారు. అనంతరం రీసోర్స్‌పర్సన్ ప్రొ.టి.రమేష్‌ను ఉపకులపతి ప్రొ. సి.ఎస్.ఆర్.కె.ప్రసాద్, డైరెక్టర్‌లు, మాజీ ఉపకులపతులు శాలువాతో సత్కరించి మెమెంటోను బహూకరించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, యుసిఇకె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, మాజీ ఉపకులపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# అవంతి నగర్‌లో చినుకు పడితే చిత్తడే

– కొద్దిపాటి వర్షానికి నీట మునిగిన రోడ్లు

– రోడ్లు వేయండి మహాప్రభు అంటూ వేడుకుంటున్న కాలనీవాసులు

**కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్ :** తిమ్మాపురం గ్రామపంచాయతీకి శివారు ప్రాంతమైన ఏపీఎస్పీ ఎదురుగా ఉన్న పేట కాలువ గట్టుకు చేర్చి అవంతి నగర్ ఉన్నది. లోతట్టు ప్రాంతం కావడం వలన ఈ వేసవిలో ఈరోజు కురిసిన కొద్దిపాటి వర్షానికే ఏపీఎస్పీ మీదగా ఇందిరమ్మ బొమ్మ వీధిలో అవంతి నగర్ మీదుగా పనసపాడు వెళ్లే ప్రధానమైన రోడ్లు నీట మునిగాయి. అంతేకాకుండా కాలనీలో గత కొన్ని సంవత్స రాలుగా గత ప్రభుత్వంలో ఎంత మొత్తుకున్నా ఒక ప్రక్క రోడ్లు వేయలేని దుస్థితి, పేరుకే తిమ్మాపురం రోడ్లు డ్రైనేజీలో అభివృద్ధిశూన్యం,అని కాలనీవాసులు గగ్గోలు పెడుతున్నారు. వాహన చోదకులు అటుగా నడిచే ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. కనీసం ఈ ప్రభుత్వంలోనైనా సిమెంట్ రోడ్లు వేసి డ్రైనేజీ వ్యవస్థను అధికరించి అభివృద్ధి చేయాలని మహాప్రభఅంటూవేడుకుంటున్నారు. ఎందువలనంటే వర్షం వస్తే రాత్రిపూట విద్యుత్తు అంతరాయం ఏర్పడుతుంది ఒకపక్క రోడ్లు మునగడంతో ప్రయాణికులు ఎటు వెళ్లాలో రోడ్డు కనబడక యాక్సిడెంట్ అయ్యే ప్రమాదం ఉంది. మరో ప్రక్క కాలనీలో



ఒకవైపు సిసి రోడ్లు వేసి అభివృద్ధి చేశారు మరో ప్రక్క గ్రావెల్ రోడ్లతో సరిపెట్టారు. ఈ వర్షానికి బురద బంధతో వాహన చోధకులు జారి పడుతున్నారని కావున ఏలిన వారు ఈ అవంతి నగర్ కాలనీలో లోతట్టు ప్రాంతాలను గుర్తించి రోడ్లు వేస్తే ఈ బాధలు తొలగిపోతాయని అవంతి నగర్ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అనపర్తి మాజీ ఎమ్మెల్యేపై దాడి చేసినవారిపై చర్యలు చేపట్టాలి

– కాకినాడ ఎస్పీతో వైసీపీ నేతలు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జిల్లాలోని పెదపూడిమండలందోమాడ గ్రామంలో ఇళ్లనుదౌర్జన్యంగా తీసివేసి,నిరాశ్రయులైన బాధితులకు సహాయం అందించి తిరిగి వస్తుండగా పెదపూడిలో అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి చేయడం చాలా దారుణమని కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షుడు దాడిశెట్టి రాజా, తూర్పుగోదావరి జిల్లా వైసీపీ అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణలు తీవ్రంగా ఖండించారు. మాజీ ఎంపీ వంగా గీత, మాజీ ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, సత్తి సూర్యనారాయణ రెడ్డి, వైసీపీ నాయకులతో కలిసి శనివారం కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్‌ను కలిసి దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మీడియాతో మాట్లాడారు. అధికారం అంటే అహంకారం కాదని ఆ విషయం అనపర్తి ఎమ్మెల్యే గుర్తుపెట్టుకోవాలన్నారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఎన్ని దాడులు చేసిన ఆయన అవినీతి అక్రమాలపై పోరాడుతూనే ఉంటానని అతని సూచనలు మేరకు టీడీపీ గుండాలు తనపై దాడికి ప్రయత్నం చేశారని మాజీ ఎమ్మెల్యే సత్తి చెప్పారు. బాధితులను ఇప్పటివరకు ఎమ్మెల్యే ఎందుకు పరామర్శించ లేదని విమర్శించారు. పీ4 అంటే పేదలను కొట్టి పెద్దలకు పెట్టడమేనా అనపర్తిలో అదే జరిగిందని ఫైరయ్యారు. చెల్లుబోయిన వేణుగోపాల్‌కృష్ణ మాట్లాడుతూ సింహాచ లంలో భక్తులు ప్రమాదవశాత్తు మృతి చెందితే సీఎం, డిప్యూటీ సీఎం, యువ మంత్రి ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి పైన టిడిపి కూటమి గూండాలు వల్లరాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయని, పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తు న్నారని వేణుగోపాలకృష్ణ అన్నారు. పక్కా పథకం ప్రకారం టీడీపీ వాళ్ళు మాజీ ఎమ్మెల్యే సత్తిపై దాడి చేశారని తద్వారా రియల్ ఎస్టేట్ యాజమాన్లకు లబ్ధి చేకూరేలా ఎమ్మెల్యే నల్లమిల్లి వ్యవహరిస్తున్నారన్నారు. అనంతరం ఫిర్యాదు తీసుకున్న ఎస్పీ బిందుమాధవ్ ఈ సంఘటనపై విచారిస్తానని వారికి బదులిచ్చారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

– వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,26,010/–, అన్నదాన విరాళాల ద్వారా రూ.54 ,827/–లు, కేశఖండన ద్వారా రూ.12,560/–, తులాభారం ద్వారా రూ.6500/– లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.25,395/– మొత్తం రూ.3,19,442/–లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు.వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వేదపండితులు, ఆలయసిబ్బంది, వేలాదిసంఖ్యలోభక్తులు పాల్గొన్నారు.

## హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన, ర్యాలీ



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** కాశ్మీర్‌లోని పహల్గాంలో యాత్రికులను అతిక్రూరంగా కాల్చిచంపిన ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పెద్దాపురం పట్టణంలో శనివారం వివిధ హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ స్థానిక వెంకటేశ్వరస్వామి గుడి వద్ద నుండి మెయిన్‌రోడ్ మీదుగా, దాసాంజనేయస్వామి గుడిమీదుగా,మున్సిపల్ సెంటర్ మీదుగా, ఆర్డీఓ కార్యాలయంవరకు జరిగింది. ఈర్యాలీలో హిందూవుల ఐక్యత చాటుతూ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మట్టే శ్రీనివాసరావు, ఖండవిల్లి శ్రీనివాసరావు, పైడిపల్లి చిన్ని, మేడిద చక్రం, విరియాల చక్రవర్తి, అద్దేపల్లి రమేష్, కరెడ్ల రాజా, వంగలపూడి సతీష్, విత్తనాల వెంకటరమణ, అల్లు ప్రసాద్, చెరుకూరి రవికృష్ణ, వీరభద్రరావు, పలువురు అధికసంఖ్యలో హిందూవులు పాల్గొన్నారు.

## జనసేన ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబుకు ఘనస్వాగతం



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు మరియు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు పిఠాపురం నియోజకవర్గ విచ్చేసిన సందర్భంగా కొణిదెల నాగబాబుని కలిసి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి చందు, సాయి, రాము,కాయల మణికంత, పాలెం భాబి గుంటముక్కల చిన్న ఇతరులు ఉన్నారు.

# త్వరలోనే ఏపీకి ట్రాన్స్ మీడియా ఎంటర్టైన్‌మెంట్ సిటీ

**- ఈ మేరకు ముంబయిలో జరిగిన వేవ్స్ సమ్మిట్ -2025లో ఏపీ ప్రభుత్వం, క్రియేటివ్ ల్యాండ్ ఆసియా మధ్య ఎంవోయూ**

**-భారతదేశపు మొట్టమొదటి ట్రాన్స్ మీడియా ఎంటర్టైన్ మెంట్ సిటీ ఏపీకి రావడంపై హర్షం వ్యక్తం చేసిన మంత్రి కందుల దుర్గేష్**

**- క్రియేటర్ ల్యాండ్ ప్రాజెక్ట్ ఆవిష్కరణలతో పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందన్న టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట**

**-రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి కందుల దుర్గేష్**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:**భారతదేశపు మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయడానికి ముంబయిలో జరుగుతున్న వేవ్స్‌సమ్మిట్-2025లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు క్రియేటివ్‌ల్యాండ్ ఆసియా తమ సహకారాన్ని ప్రకటించినట్లు మంత్రి కందుల దుర్గేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మే 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు తొలి సారి ఇండియాలో ప్రత్యేకించి ముంబయిలో జరుగుతున్న ప్రతిష్టాత్మక వేవ్స్ (ది వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్ టైన్ మెంట్ సమ్మిట్) సమ్మిట్ -2025లో ఈ మేరకు ఏపీ ప్రభుత్వం, క్రియేటివ్ ల్యాండ్ ఆసియా మధ్య ఎంవోయూ జరిగిందని తెలిపారు.ఈ ఎంవోయూ ద్వారా ఏపీకి వచ్చే సందర్శకులు లీనమయ్యేలా థీమ్ పార్క్‌లు, గేమింగ్‌జోన్‌లు,గ్లోబల్ సినిమా కో-ప్రొడక్షన్ జోన్‌లు ఏర్పాటు కానున్నాయని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. అంతేకాక ఉద్యోగ సృష్టి, నైపుణ్య అభివృద్ధి, పర్యాటకం మరియు డిజిటల్ ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఈ ఎంవోయూ దోహదం చేస్తుందని మంత్రి దుర్గేష్ వివరించారు.ప్రస్తుతం మంత్రి కందుల దుర్గేష్ వియత్నాంలో ఉండటంతో పర్యాటకశాఖ ఎండీ ఆమ్రపాలి కాట,క్రియేటివ్‌ల్యాండ్ స్టూడియోస్ వ్యవస్థాపకురాలు మరియు క్రియేటర్స్ ఇంక్ లండన్ ఛైర్మన్ సాజన్ రాజ్ కురుప్, హాలీవుడ్ నుండి గ్లోబల్ అడ్వైజరీ బోర్డు ప్రతినిధులు డేవిడ్ ఉంగర్, సీఈవో ఆర్టిస్ట్స్ ఇంటర్నేషనల్, గ్లోబల్‌గేట్ మేనేజింగ్ డైరెక్టర్ విలియం ఫైఫర్, నికోలస్ గ్రానాటినో ఛైర్మన్ నోవాక్వార్క్‌లు ఈఎంవోయూపై సంతకాలు చేశారు. ఇటీవలే క్రియేటివ్ ల్యాండ్ ఆసియా ప్రతినిధులు కొందరు వెలగపూడి సెక్రటేరియట్ లోని మంత్రి పేషీలో ఈ విషయంపై చర్చించారు. మంత్రి సమక్షంలో అవగాహన ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. వేవ్స్ రౌండ్‌టేబుల్‌ను సందర్శించిన పలువురు ప్రముఖులు మరియు హాలీవుడ్ నుండి గ్లోబల్ అడ్వైజరీ నుండి కొంతమంది ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి కందుల దుర్గేష్ ఇప్పటికే రూ. 300 కోట్ల కేంద్ర నిధులను రాబట్టారు..పర్యాటక రంగంలో రూ. 1200 కోట్లకు పైగా పెట్టుబడులు రాబట్టి 8 ఎంవోయూలు కుదుర్చుకున్నారు. తద్వారా వేలాది సంఖ్యలో యువతకు ఉపాధిదక్కనుంది.

తాజా ఒప్పందంతో మరింత మంది యువతకు ఉపాధి కలిగే అవకాశం ఉంది. వియత్నాం పర్యటనలో ఉన్న మంత్రికందులదుర్గేష్ ఈఅంశంపై మాట్లాడుతూ క్రియేటివ్ ల్యాండ్ ఆసియాతో భాగస్వామ్యం అనేది రాష్ట్రాన్ని చలనచిత్ర,వినోద పర్యాటకం అభివృద్ధికి తాము చేసిన ప్రయత్నాలలో ఒక ఉత్తేజకరమైన మైలురాయిని సూచిస్తుందన్నారు.. ఈ అవగాహన ఒప్పందం మౌలిక సదుపాయాల ప్రాజెక్టు కంటే మించినదని పేర్కొన్నారు. ప్రతిభ, ఆవిష్కరణ, పర్యాటక అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించేందుకు ఇది దోహదపడనుందన్నారు. క్రియేటర్ ల్యాండ్ ఏర్పాటు చేసే ప్రపంచ స్థాయి ప్రొడక్షన్ హబ్ ద్వారా వినోద ఆర్థిక వ్యవస్థ పెరగడమే గాక, థీమ్ పార్కులు, ప్రేక్షకులు లీనమయ్యేలా జోన్‌లు, ప్రపంచ ఉత్పత్తి కేంద్రాల ద్వారా సందర్శకుల అనుభవాలను కూడా మారుస్తుందన్నారు.ఈసాంస్కృతిక,ఆర్థిక పరివర్తనకు నాయకత్వం వహిస్తుందన్నందుకు గర్వపడుతున్నామన్నారు.ఈసహకారం వైవిధ్యమైన, అధిక-నాణ్యత ఉత్పత్తికి తమ నిబద్ధతకు మద్దతు ఇస్తుందన్నారు. అత్యాధునిక సాంకేతికత మరియు అసాధారణమైన కంటెంట్‌తో నడిచే ఏవీజీసీ, వీఎఫ్ఎక్స్ సహామీడియామరియువినోద రంగానికి ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు.. డిజిటల్ వినోదంలోకొత్తప్రమాణాలను నెలకొల్పడం, పరిశ్రమ మరియు వినియోగదారులతో మరింత అర్థవంతమైన మార్గాల్లో కనెక్ట్ అవ్వడం లక్ష్యంగా ఈ ఎంవోయూ కుదుర్చుకున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. వివరాలు పరిశీలిస్తే క్రియేటర్‌ల్యాండ్ 5-6 ఏళ్లల్లో రూ.8000-10,000కోట్ల మధ్య పెట్టుబడులను ఆకర్షిస్తుందని అంచనా వేయబడింది. ఇది ఏఐ ఆధారిత రియల్ టైమ్ రెండరింగ్ మరియు వాల్యూమెట్రిక్ క్యాప్చర్ టెక్నాలజీలు, ఇమ్మర్సివ్ థీమ్ పార్కులు, గేమింగ్ జోన్‌లు,ఎస్పోర్ట్స్ అరీనాలు మరియు గ్లోబల్ సినిమా కో-ప్రొడక్షన్ జోన్‌లు, వీఎఫ్ఎక్స్, ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, గేమింగ్ మరియు ఇమ్మర్సివ్ స్టోరీ టెల్లింగ్‌లో యువతకు నైపుణ్యం కల్పించడానికి క్రియేటర్ ల్యాండ్ అకాడమీ ద్వారా ఆధారితమైన వర్చువల్ స్టూడియో కాంప్లెక్స్‌ను రూపొందించడానికి ఉపయోగపడుతుంది. అంతేగాక ఆంధ్రప్రదేశ్ సహా దేశంలోని మిగిలిన ప్రాంతాల నుండి సృజనాత్మక మరియు సాంకేతిక డొమైన్‌లలో నైపుణ్యం, ఉపాధి అవకాశాలకు మార్గం కానుంది. అంతేగాక ఏఐ, ఆర్ అండ్ డీ, వీఎఫ్ఎక్స్, గేమింగ్ , వినోదం, టెక్, పర్యాటక రంగాలలో 1,50,000కు పైగా కొత్త ఉద్యోగాలను కల్పించేందుకు అవకాశం ఉంది. భారతదేశాన్ని తమ నిర్మాణ కేంద్రంగా మార్చుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా ఈ తరహా 20కి పైగా స్టూడియోలు నిర్మించేందుకు క్రియేటివ్ ల్యాండ్ చర్చలు జరుపుతోంది. పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట మాట్లాడుతూ క్రియేటర్ ల్యాండ్ ప్రాజెక్ట్ ఆవిష్కరణలతోపర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహిస్తున్నామన్నారు. తద్వారా రాష్ట్ర భవిష్యత్‌కు పాటుపడుతున్నామన్నారు. వినోద మౌలిక సదుపాయాలు, ప్రతిభ నైపుణ్యాలు, పర్యాటకం కలిసి జీవనోపాధిని సృష్టించడానికి, స్థానిక ఆర్థిక వ్యవస్థను పెంచడానికి,ప్రపంచ సృజనాత్మక పటంలో ఆంధ్రప్రదేశ్ ప్రొఫైల్‌ను పెంచడానికి ఇదిఒకసమగ్ర దృక్పథాన్ని అందిస్తుందని తెలిపారు.భవిష్యత్తుకుసిద్ధంగాఉన్న మౌలిక సదుపాయాలు సమ్మిళిత వృద్ధిని ఎలా నడిపిస్తాయో చెప్పడానికి ఇది ఒక బ్లూప్రింట్‌గా తాము భావిస్తున్నామని ఆమె వివరించారు. క్రియేటివ్‌ల్యాండ్ ఆసియా వ్యవస్థాపకుడు ,ఛైర్మన్‌సాజన్‌రాజ్ కురుప్ మాట్లాడుతూ క్రియేటర్‌ల్యాండ్ అనేది ఒకగమ్యస్థానం మాత్రమే కాదు, ఇది ఒక సృజనాత్మక ఉద్యమంగా అభివర్ణించారు.ఆంధ్రప్రదేశ్ యొక్క దార్శనిక నాయకత్వంతో చేతులు కలపడం ద్వారాతాము వినోదం, విద్య మరియు ఆవిష్కరణల భవిష్యత్తును నిర్మిస్తున్నామన్నారు. సందర్శకులు లీనమయ్యే అనుభవాల నుండి ఏఐ నేతృత్వంలోని కథ చెప్పడం వరకు, క్రియేటర్‌ల్యాండ్ సాంకేతికతను సంస్కృతితో, ప్రపంచ ప్రతిభను భారతీయ ఊహతో మిళితం చేస్తుందన్నారు. భారతదేశాన్ని వినోద మౌలిక సదుపాయాలు మరియు ఐపీ సృష్టి యొక్క ప్రపంచ పటంలో ఉంచే దిశగా ఇది మా సమిష్టి అడుగు అన్నారు. ప్రపంచ కంటెంట్ పవర్‌హౌస్‌గా మారే దిశగా భారతదేశం ప్రయాణంలోఈసహకారం ఒక మైలురాయిగా పేర్కొన్నారు. సాంకేతికత, సృజనాత్మకత , మౌలిక సదుపాయాలను సమగ్రపరచడం ద్వారా వినోద మౌలిక సదుపాయాలలో ప్రపంచ నాయకుడి స్థానంలో భారతదేశాన్నినిలిపేందుకుఇదిఒకఅడుగుఅన్నారు.భారతదేశాన్ని డిజిటల్ సృజనాత్మకత,ఉపాధిమరియు సాంస్కృతిక దౌత్యానికి కేంద్రంగా మార్చాలనే తమ ఆలోచనకు ఆంధ్రప్రదేశ్ నాయకత్వం దోహదపడటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

# బాల్య వివాహాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం



## - ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్ ఎస్‌కే.దుర్గాదేవి

**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** బాల్య వివాహాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పిఠాపురం ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్‌ఎస్ కే దుర్గా దేవి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి కె. విజయ కుమారి ఆదేశాల మేరకు పిఠాపురం ఐసిడిఎస్ కార్యాలయం నందు నియోజకవర్గ పరిధిలో ఉన్న గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులకు గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయడం కోసం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో సిడిపివో దుర్గాదేవి మాట్లాడుతూ బాల్య వివాహల నిషేధ చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకుండా వివాహం చేసినట్లయితే దాన్ని బాలల్య వివాహంగా పరిగణించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎవరైతే బాల్య వివాహాన్ని ప్రోత్సహిస్తారో, సహకరిస్తారో, జరిపిస్తారో వారిపై బాల్య వివాహ నిషేధిత చట్టం 2006ప్రకారంరెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ 1 లక్ష రూపాయల జరిమానాతో పాటు గా వారిపై ఫోక్సో చట్టం సెక్షన్ 4 ప్రకారం 10 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల వరకు శిక్ష విధించబడుతుందని తెలియ జేశారు. ఈ చట్టాన్ని గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ తెలుసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుందని సమాచారం అందినట్లయితే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, 181, 112 టోల్ ఫ్రీ నంబర్స్ కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, ఈ సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్య%శీ%గా ఉంచబడతాయని తెలిపారు. గ్రామ స్థాయిలో బాల్య వివాహాల నిరోధక కమిటీ మరియు పర్యవేక్షణ కమిటీలను గ్రామ సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ బి శ్రీనివాస్, జిల్లా బాలల పరిరక్షణ కౌన్సిలర్ బి. దుర్గారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్, జి ఎం ఎస్ కే లు పాల్గొన్నారు.

# గిరిజనుల కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకోని రావాలి - ఉబ్బా సుస్మిత



**ఎటపాక, మేజర్ న్యూస్ :** గిరిజనుల కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకోని రావాలి అని ఎటపాక జెడ్పిటిసి ఉబ్బా సుస్మిత ప్రభుత్వ కోరారు. షెడ్యూల్ ప్రాంతంలో చేపట్టే నియమాకాలకు ప్రత్యేక చట్టం చేసి వాటి ద్వారా నియమకాలు చేపట్టాలని, జీవోలు, మోమోలు కాకుండా ప్రత్యేక చట్టం ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆమె అన్నారు. 5,6 షెడ్యూల్ యొక్క ప్రత్యేకత, ప్రా వ ం ం ఖ్య త్ న ం కాపాడవలసిన అవసరం ఉందని, బినామీ, తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాల వలన అసలైన ఆదివాసులకు ఉద్యో గ, ఉపాధి, రాజకీయ రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందని, షెడ్యూల్ ప్రాంత ంలో చేపట్టే నియమాకాలు ప్రత్యేక చట్టం (ఏ పి పి ఎస్ సి,)ఇతర చట్టలకు సవరణ చేసి, నియమాకాలకు ఒక బోర్డు ఏర్పాటు చేసి నియామకాలు చెప్పటి ఆదివాసులకు న్యాయం చేయాలనీ, అంత వరకు ఇచ్చిన నియామకాలను నిలుపుదల చేయాలనీ, ఆదివాసీ లకు లబ్ధి చేకూర్చే అంశాలపై ప్రభుత్వం కావాలనే కాలయాపన చేస్తుందని ఆమె పేర్కొన్నారు. 3 జీవో చట్టం కోర్టు పరిధిలో ఉన్నందున గిరిజనుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాన్ని అమలు చేసి గిరిజనులకు పూర్తి న్యాయం చేయాలని, అప్పుడే గిరిజనులకు ఉద్యోగ, ఉపాధి, అవకాశాల్లో రాజకీయ రంగంలో పూర్తి న్యాయం జరుగుతుందని కావునా గిరిజనుల కోసం ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎటపాక జెడ్పిటిసి ఉబ్బా సుస్మిత కోరారు.

# సమసమాజ స్థాపకులు శ్రీ రామానుజాచార్యులు - లయన్స్ గుప్త



**రాజమండ్రి, మేజర్ న్యూస్:** విశిష్టాద్వైత సిద్ధాంత ప్రవక్త, సంఘసంస్కర్త, యతిరాజు శ్రీ రామానుజాచార్యులు అద్వైత సిద్ధాంత ప్రవక్త, పరమేశ్వరునికి ప్రతి రూపం శ్రీ శంకర భగవత్పాదుల జన్మ దినోత్సవాలను స్థానిక శ్రీ గౌతమి జీవ కారుణ్య సంఘం ప్రాంగణంలో లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం మరియు భారతీయ సంస్కృతి సముద్ధరణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలను సమతా దినోత్సవంగా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు మద్దుల శ్రీరామ గుప్త అధ్యక్షత వహిస్తూ, కుల, మత, లింగ బేధం లేకుండా శరణాగతి ప్రపత్తి భక్తి మార్గం ద్వారా అందరూ మోక్షానికి అర్హులేలని వెయ్యి సంవత్సరాల పూర్వమే ఆచరించిచూపిన సమతామూర్తి శ్రీ రామానుజులవారని భక్త్యాంజలి ఘటించారు. ఆదిశంకరులు మన సనాతన ధర్మం విశ్వవ్యాప్తం కావడానికి చేసిన కృషి అనితర సాధ్యం అని సమసమాజ స్థాపకులనె శ్రీ గుప్తా నీరాజనాలు పలికారు.ప్రముఖ న్యాయవాది, భారతీయ సంస్కృతి సముద్ధరణ సంస్థ కార్యదర్శి పి.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొంటూ, ప్రేమ, దయ, జాలి, కరుణ, సేవ, వినయం మూర్తీభవించిన శ్రీ రామానుజుల జీవి తమే మనకు ఆదర్శం,అనుసరణీయం అన్నారు.భారతదేశంలోని సంస్కర్త లైన రాజా రామ్మోహనరాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, ఫూలే, వీరేశ లింగం తదితరులు అందరికన్నా ముందుగా సంఘ సంస్కరణలకు పునాది వేసి, పతితులను, కడజాతి వారిని అక్కున చేర్చుకొని, వారికి దేవాలయ ప్రవేశం చేయించిన యతిసార్వభౌములు శ్రీ రామానుజుల వారని శ్రీనివాస్ అన్నారు. సనాతన ధర్మ వ్యాప్తి కోసము ఉత్తరాన బదరీనాథ్‌లో, పశ్చిమాన ద్వారకలో, తూర్పున పూరి జగన్నాథ్‌లో, దక్షిణాన శృంగేరిలో నాలుగు పీఠాలను ఏర్పరచిన భాగవత స్వరూపులు శ్రీ ఆది శంకరాచార్యులవారనీ శ్రీనివాస్ నీరాజనాలు పలికారు. సమతా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘంలోని వృద్ధులకు వికలాంగులకు, నిరుపేదలకు మామిడి పళ్ళు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి వెన్న కుమారస్వామి, ట్రెజరర్ రాఘవ రావు, క్లబ్ అడ్మిన్ గ్రంథి వసంత కుమారి, క్లబ్ సభ్యులు ఈ.భాస్కర్ రావు, పసుమర్తి వెంకటేశ్వర్లు, భారతీయ సంస్కృతి సముద్ధరణ సంస్థ సీనియర్ మెంబర్, పూర్వ రైల్వే మేజిస్ట్రేట్ కామశాస్త్రీ, యోగమిత్ర మండలి సభ్యులు పీఎస్ఎస్ఎన్ మూర్తి, కోటేశ్వరరావు, ప్రకాశరావు, శ్రీ గౌతమి జీవ కారుణ్య సంఘం సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవద్ రామానుజాచార్యులవారికి, శ్రీ శంకర భగవత్పాదులవారికి నివాళులు అర్పించారు.

# చేయూత తరగతులకు అనూహ్య స్పందన



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షఫలితాలలో స్వల్ప మార్కులతో తప్పిన విద్యార్థులకు తిరిగి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించే విధంగా చేయూత స్వశ్చంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఎం రవి కుమార్ స్వీయ పర్యవేక్షణలో స్థానిక రోటరీ చేయూత భవన్ లో నిర్వహిస్తున్న ఉచిత తరగతులకు అనూహ్య స్పందన వచ్చిందని కార్యదర్శి అలీమ్ తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు రెండు గంటల పాటు విద్యార్థులుతప్పిన సబ్జెక్టులలో శిక్షణ ఇవ్వడానికి నిష్ణాతులైన ఉపాధ్యాయులచే బోధించబడుతోందని వివరించారు. చేయూత సంస్థలో సభ్యులుగా ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు రవిశంకర్,భాష,అలీమ్,రవికుమార్ తదితరులు ప్రతిరోజూ నిర్వహించే తరగతులలో పాల్గొంటున్నారని తెలిపారు.తమ సంస్థ సభ్యులు ప్రభుత్వ ఉపాధ్యాయులైన వ్యక్తులు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులుకూడా స్వీకరించారని అటువంటి వారి పర్యవేక్షణలో తరగతులను నిర్వహిస్తున్నామని, విద్యార్థులందరూ పదవ తరగతి తప్పకుండా ఉత్తీర్ణత సాధించి పై చదువులకు అర్హత పొందుతారు అన్న నమ్మకం మాకు ఉందని అలీమ్ వివరించారు. ప్రతి ఒక్కరికి విద్య చాలా అవసరమన్న ప్రాథమిక సూత్రాన్ని చేయూత సంస్థ ఆచరణలోకి పెట్టడమే కాక ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తమ సభ్యుల స్వీయ పర్యవేక్షణలో ఎక్కడికక్కడ విద్యార్థుల సౌలభ్యం కోసం తరగతులు నిర్వహిస్తూ ఉన్నామని ఆయన వివరించారు. చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలలోనూ విద్యార్థులను భాగస్వామ్యం చేయడం ద్వారా భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు దోహదపడుతుందన్నారు. విద్యాశాఖ అధికారుల నుండి కూడా ప్రశంసలు రావడం ఎంతో ఆనందంగా ఉందని అలీమ్ అన్నారు.

# గుజ్జుమామిడివలస పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్


**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన మారేడుమిల్లి మండలం గుజ్జుమామిడివలస పంచాయతీ కార్యదర్శి వి.కృష్ణ ప్రసాద్ ను రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం సస్పెండ్ చేసినట్టు అధికారులు తెలిపారు.గత నెల 24వ తేదీన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించే కార్యక్రమాన్ని ఘనంగా జరపమని ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ కమీషనర్ కృష్ణ తేజ, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్,సంభందిత అధికారులు అనేక సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి పంచాయత్‌రాజ్ దివాస్ కార్యక్రమాన్ని



విజయవంతం చేయమని ఆదేశించడం జరిగింది. అంతే కాకుండాఈకార్యక్రమం నిర్వహించమని ప్రతీ గ్రామ పంచాయతీకి మండలస్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగింది.ఈకార్యక్రమంలో భాగంగా మారేడుమిల్లి మండలంలో గుజ్జుమామిడివలస గ్రామ పంచాయతీ మినహా మిగతా అన్ని గ్రామ పంచాయతీల్లో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు జరిగాయి. కాగా గుజ్జుమామిడివలస పంచాయతీలో కార్యదర్శి కృష్ణ ప్రసాద్ విధి నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా గ్రామసభ జరగలేదు. ప్రభుత్వ విధుల పట్ల బాధ్యత లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన గుజ్జుమామిడివలస పంచాయతీ కార్యదర్శి కృష్ణ ప్రసాద్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోమని మారేడుమిల్లి మండల తహశీల్దార్ బాలాజీ, సర్పంచ్ కారం లక్ష్మి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస విశ్వనాథ్‌కి ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఎంపీడీఓ పంపిన నివేదిక మేరకు పంచాయతీ కార్యదర్శి వి.కృష్ణ ప్రసాద్ ను విధులు నుంచి సస్పెండ్ చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ కారం లక్ష్మి మాట్లాడుతూ కార్యదర్శి కృష్ణ ప్రసాద్ నిర్లక్ష్యంతో గ్రామంలో పారిశుధ్యం మరుగున పడిందని, పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కాలేదని, విధులకు సక్రమంగా హాజరు కాకపోవడం వలన కార్యదర్శి సంతకాల కోసం ప్రజలు సేవలు అందక తిరిగేవారు అని తెలిపారు. నూతన కార్యదర్శి అందర్నీ కలుపుకొని గ్రామా పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# భక్తులతో పోటెత్తిన వెంకన్న ఆలయం





ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమలగా కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న శ్రీదేవి భూదేవి సమేత వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయం భక్తులతో పోటెత్తింది. శనివారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలన్నీ నిండాయి. ఆలయ ప్రాంగణమంతా భక్తుల గోవింద నామ స్మరణతో ప్రతిధ్వనించింది. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం, మంత్రపుష్పం పుణ్యా వచనం కళ్యాణం వంటి కార్యక్రమాలను బృందం వైభవంగా నిర్వహించారు. బయట నుండి వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. శనివారం స్వామివారి ఆదాయం రూ.52 లక్షలు సమకూరింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, ఎస్ఐ ఎస్.రాము, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# బీచ్ ప్లాంటేషన్ చేపట్టేందుకు రంగం సిద్ధం చేయాలి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా తీరరేఖ వెంబడి గుర్తించిన ఖాళీ భూములలో వర్షాలు ప్రారంభమైయ్యేలోపు పెద్ద ఎత్తున బీచ్ ప్లాంటేషన్ చేపట్టేందుకు రంగం సిద్దం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు.

శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి డిఎఫ్ఓ, పాడా ప్రోజెక్ట్ డైరెక్టర్, కాకినాడ రూరల్, యు. కొత్తపల్లి, తొండంగి తహశిల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, కాకినాడ జిల్లా తీరంలో ప్రతిపాదించిన బీచ్ ప్లాంటేషన్ ప్రణాళిక పై చర్చించి ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ తీరానికి తుఫానుల నుండి రక్షణ కల్పించడంతో బాటు, సుందరీకరణ, ఆదాయ కల్పన, టూరిజం ప్రొమోషన్ లక్ష్యాలుగా అందుబాటులో ఉన్న ఖాళీ భూముల్లో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పెద్ద ఎత్తున మొక్కలు నాటి సంరక్షించే కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఇందుకు తొలి దశగా కాకినాడ రూరల్ మండల్ తీరంలోని నేమాం, తమ్మవరం, యు. కొత్తపల్లి మండలంలో కొమరగిరి, తొండంగి మండలం లోని ఒంటిమామిడి, గొల్లముసలయ్యపేట, వేమవరం వద్ద సుమారు 70 ఎకరాల తీర భూములను గుర్తించడం జరిగిందన్నారు. ఈ భూములలో నాటేందుకు అనువైన వృక్ష జాతులకు చెందిన లక్ష మొక్కల సాప్లింగ్ లను వర్షాలు ప్రారంభానికి ముందే సిద్దం చేయాలని డిఎఫ్ఓ ను కోరారు. అలాగే ఉపాది హామీ పథకం ద్వారా మొక్కలు నాటే పనులను మండల తీర్మానాలతో చేపట్టేందుకు ఈ నెల 15వ తేదీ లోపు శాంక్షన్‌లు పూర్తి చేయాలని డ్వామా అదికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డిఎఫ్ఓ డి.రవీంద్రనాథరెడ్డి, పాడా ప్రోజెక్ట్ డైరక్టర్ ఎ.చైత్ర వర్షిణి, కాకినాడ రూరల్, యు.కొత్తపల్లి, తొండంగి తహసీల్దార్లు పాల్గొన్నారు.

# వివాహేతర సంబంధం వల్లే హత్య





– ఎస్పీ బిందు మాధవ్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు మండలం చేబ్రోలు శివారులో 2 నెలల క్రితం లభించిన మృతదేహం మిస్టరీని పోలీసులు చేధించారని, భార్యే భర్తను హత్య చేయించిందని కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి గత 2 నెలలుగా 4 బృందాలు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. మార్చి 3వ తేదీన చేబ్రోలు శివారు బైపాస్ రోడ్డు పక్కన గుర్తు తెలియని మృతదేహాన్ని కనుగొన్నట్లు తెలిపారు. మృతదేహంపైన గాయాలు ఉండడంతో చేబ్రోలు విఆర్ఓ ఫిర్యాదు మేరకు హత్య కేసుగా నమోదు చేసి పిఠాపురం సిఐ శ్రీనివాసు, సర్కిల్లోని ఎస్ఐలు సిబ్బందితో నాలుగు బృందాలుగా దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. మిస్సింగ్ కేసుల డేటా, హైవే సీసీ కెమెరా ఫుటేజ్, టోల్ ప్లాజా, సెల్ టవర్ సమాచారం ఆధారంగా దర్యాప్తు కొనసాగించామన్నారు. హత్య జరిగిన 2 రోజుల తర్వాత మృతదేహం లభించడం వల్ల గుర్తు తెలియని విధంగా ఉందని దీంతో ఆచూకీ కనుగొనడం కష్ట సాధ్యంగా మారిందన్నారు. ఏప్రిల్ 28న అనకాపల్లి జిల్లా ఎలమంచిలి పోలీస్ స్టేషన్లో నమోదైన మిస్సింగ్ కేసు ఆధారంగా దర్యాప్తు నిర్వహించగా మృతదేహం ధర్మవరం గ్రామానికి చెందిన తంగెళ్ల లోవరాజు దిగా గుర్తించామన్నారు. అక్రమ సంబంధానికి లోవరాజును అడ్డంకిగా భావించిన అతని భార్య శ్యామల, ప్రియుడు మోహన్ కుమార్, అతని స్నేహితుడు గంగాధర్ ముగ్గురు కలిసి ఫిబ్రవరి 28న వారి ఇంట్లోనే హత్య చేసి మృతదేహాన్ని కారులో తీసుకు వచ్చి చేబ్రోలు శివారులో పడవేసినట్లు దర్యాప్తులో తేలిందని వివరించారు. లోవరాజు హత్యకు కారణమైన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ రిపోర్టు ద్వారా కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ హత్య కేసు విజయవంతంగా చేదించిన పిఠాపురం సిఐ శ్రీనివాస్‌ను, ఎస్సైలు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ దేవరాజ్ పాటిల్,సిఐశ్రీనివాస్,గొల్లప్రోలు ఎస్సై ఎన్.రామకృష్ణ పాల్గొన్నారు.

## ఈ నెల 5న పిఠాపురంలో పీజీఆర్ఎస్

– పాడా పీడీ ఏ.చైత్ర వర్షిణి



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం ఈ నెల 5 న సోమవారం పిఠాపురం మున్సిపల్ గెస్ట్ హౌస్ వద్ద గల పాడా కార్యాలయంలో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని పాడా పీడీ ఏ.చైత్ర వర్షిణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పిఠాపురం నియోజకవర్గానికి సంబంధించిన డివిజనల్, మండల స్థాయి అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆదేశించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆమె కోరారు.

## రెవెన్యూ అంశాలపై సిబ్బందికి శిక్షణ



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో రెవెన్యూ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం శనివారం ఆర్డీఓ కె.శ్రీరమణి అధ్యక్షతన నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి, తుని, తొండంగి, కోటనందూరు మండలాలకు చెందిన తహశీల్దార్లు, డిప్యూటి తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లకు మొదటి విడతగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీరమణి మాట్లాడుతూ వివిధ అంశాలకు సంబంధించి పూర్తిగా శిక్షణ అందించడం ద్వారా రెవెన్యూ విధులు సక్రమంగా జరిగేలా ఈ శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. పెద్దాపురం ఆయా మండలాల తహశీల్దార్లు, డిటిలు, రీసర్వే డిటిలు, సర్వేయర్లు, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ గ్రాడ్యుయేషన్ డే



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆదిత్య యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సుకు ముఖ్య అతిథిగా కాట్మండు యూనివర్సిటీ నేపాల్, అసోసియేట్ ప్రొఫెసర్.యు. ప్రసాద్ ప్యాకురెల్, గౌరవ అతిథిగా జింబాబ్వే ఎంబసీ భారతదేశ ప్రతినిధి ఫినియాస్ మాన్యాంగ విచ్చేసారు. కళాశాలలో 2024-2025 విద్యాసంవత్సరంలో బి.టెక్, ఎం.టెక్. బి.ఫార్మసి,ఎం.ఫార్మసి, ఫార్మా- డి, బి.ఎస్.సి. ఫోరెన్సిక్, బి బి ఎ, ఎం.బిఎ, విభాగాలలో చదువు పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే యొక్క ముఖ్య ఉద్దేశం గురించి వివరించారు. కళాశాలలో చదువుకున్న రోజులు గడిపిన స్నేహ బాంధవ్యాలు, ఉపాధ్యాయులతో మనం నడుచుకునే విధానం ఇవి అన్నీ మన జీవిత కాలంలో మధురానుభవంగా మిగిలిపోతాయి.. ఇప్పటి వరకు గడిచిన జీవితం వేరు రాబోవు రోజుల్లో జీవితం పట్ల బాధ్యత మనకంటూ ఒక గుర్తింపు కోసం వేరు వేరు దారిలో ప్రయాణం చేయడంతో వివిధ రంగాలలో మనం స్థిర పడవలసి వస్తుంది. మనం నేర్చుకున్న విజ్ఞానం జీవితంలో అన్వయించు కొని బంగారు భవిష్యత్ కు బాటలు చేసుకోవాలని సూచించారు. ప్రొఫెసర్. ఎం. బి.శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాలలో చదువు పూర్తి చేసిన విద్యార్థులకు మంచి భవిష్యత్ కోసం కృషి చేస్తున్నామని అన్నారు. ఇంటర్నేషనల్ అడ్మిషన్స్ డీన్.పరంజిత్‌సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. గ్రాడ్యుయేషన్ డే లో డిగ్రీ పట్టా తీసుకున్న విద్యార్థులు మాట్లాడుతూ ఆదిత్య వంటి అత్యున్నత ప్రమాణాలు గల క్రమశిక్షణ గల కళాశాలలో చదవడం తమ పూర్వజన్మ సుకృతం అని యాజమాన్యం సహకారం గురువుల వాత్సల్యం ఎప్పటికీ మర్చిపోలేము అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రో. ఎం.బి.శ్రీనివాస్, ప్రో.వైస్ ఛాన్సలర్.డా.ఏ.రమేష్, రిజిస్ట్రార్ డా. జి.సుతోష్, ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రవిశంకర్, ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ విభాగం సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థుల ఆటపాటలతో సాంప్రదాయ నృత్యాలతో కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది.

## ముక్కామల ఆరోగ్య సిబ్బందిచే ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

– వడదెబ్బపై జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కార్మికులకు అవగాహన



**పెరవలి, మేజర్ న్యూస్ :** ముక్కామల గ్రామంలో మే మూడో తేదీ శనివారం హెల్త్ అసిస్టెంట్ వెంకటపతి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఉపాధి హామీ పథకం లో పని చేస్తున్నవారికి వడదెబ్బ లక్షణాలు పై అవగాహన కల్పించారు. వడదెబ్బ కు గురికాకుండా తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలు అక్కడ సిబ్బందికి వివరించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ఉపయోగములు, వాటిని వాడే విధానం తెలియజేసి ఉపాధి హామీ పని కార్మికులు అందరికి ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందజేశారు. తదుపరి ముక్కామల గ్రామములో కూడా ప్రజలకు వడదెబ్బ జాగ్రత్తలు తెలియజేస్తూ ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వెంకటపతి తో పాటు ఏఎన్ఎం శాంతి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ తిరగబడి వ్యక్తి మృతి





**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలం కానూరు అగ్రహారంలో మే మూడో తేదీ శనివారం తన సొంత చేపల చెరువులో భూమి చదును చేసి గట్టు ఎక్కే క్రమంలో ట్రాక్టర్ తిరగబడి కానూరు గ్రామానికి చెందిన జన్ని రాంబాబు 49 అనే వ్యక్తి ప్రమాద వశాత్తు మృతి చెందారు. ఆయనకు భార్య, ఒక అమ్మాయి అబ్బాయి కలరు. కేసు నమోదు చేసి పెరవలి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వేసవి శిక్షణా తరగతులు ప్రారంభం





**పిఠాపురం,మేజర్‌న్యూస్:** సహృదయ మిత్రమండలి ఆధ్వర్యంలో శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం ఆవరణలో గల చెలికాని భావన రావు సభా సదన్‌లో ఉచిత వేసవి శిక్షణా తరగతులను రిటైర్డ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ డైరెక్టర్ వెన్నపు చక్రధరరావు ప్రారంభించారు. 2000వ సంవత్సరం నుండి గత 25 సంవత్సరాలుగా ప్రతి వేసవిలోనూ పేద విద్యార్థులకు వివిధ అంశాలలో ఉచిత శిక్షణ ఇస్తున్న సహృద ్యయ మిత్రమండలి సభ్యుల సేవలను కొనియాడారు. చెలికాని భావనరావు సభాసదన్‌లో వేసవి తరగతులు నిర్వహించు కొనుటకు గత ఎన్నో సంవత్సరాలుగా ఎలాంటి రుసుము తీసుకోకుండా అనుమతి ఇచ్చుచున్న గ్రంథాలయ ప్రధాన కార్యదర్శి కొండేపూడి శంకరరావుని అభినందించారు. పిఠాపు రం మండల విద్యాశాఖాధికారి 1జి. శ్యామ్ బాబు మాట్లా డుతూ...ఈ శిక్షణా తరగతులలో స్పోకెన్ ఇంగ్లీష్ , ఇంగ్లీష్ గ్రామర్, రైటింగ్ స్కిల్స్,వ్యక్తిత్వ వికాసం, సంగీతం తదితర అంశాలలో శిక్షణ ఉంటుందని తెలియజేశారు.అలాగే మండల విద్యాశాఖ అధికారి-2,కే.టి.నారాయణదాసు మాట్లాడుతూ.. .విద్యార్థులు వేసవి సెలవులలో తమ అమూల్యమైన సమయా న్ని వృధాచేసుకోకుండా ఇలాంటి శిక్షణ తరగతులను సద్విని యోగం చేసుకొని అభ్యసనా నైపుణ్యాలను పెంపొందించు కోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మిత్ర మండలి ప్రధాన కార్యదర్శి చిన్నారి సతీష్, ఉపాధ్యక్షుడు పోతు ల శ్రీనివాసు, కొండేపూడి శంకరరావు, మాజీ జెడ్పిటిసి గుడాల రామకృష్ణ, జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు వి. సత్యనారాయణ రెడ్డి, రిటైర్డ్ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ కెవివి సత్యనారాయణ, భాష్యం హై స్కూల్ ప్రిన్సిపాల్ పోలుపర్తి వేణు, పోలీస్ డిపార్ట్మెంట్ నుండి వై. కరుణ కుమార్, కామరాజు మాస్టారు, గండేపల్లి సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారని సహృదయ మిత్రమండలి ప్రధాన కార్యదర్శి సిహెచ్ సతీష్ తెలిపారు.

# ఉపాధిలో అవినీతి...

- పిఠాపురం మండలం మాదాపురం గ్రామంలో ఉపాధి మస్టర్ల మాయాజాలం
- ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారికి మాదాపురం గ్రామంలో మస్టర్లు
- సంబంధిత అధికారులు పాత్రధారులేనట
- పాడా కార్యాలయంలో ఫిర్యాదు చేసిన గ్రామస్తులు
- గ్రామ సభ నిర్వహించి విచారణ చేపట్టిన అధికారులు



**పిఠాపురం,మేజర్‌న్యూస్** : పేదలకు పని కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధిహామీపథకం కొందరికి కాసుల వర్షం కురిపిస్తుంది. గత కొంతకాలంగా చాప క్రింద నీరులా సాగిపోతున్న ఈ వ్యవహారంపై అక్కడక్కడ ఫిర్యాదులు వచ్చినా...కిందిస్థాయి అధికారులతో తూతూ మంత్ర విచారణ జరిపి విషయంబయటకురాకుండా జాగ్రత్త పడుతున్నా రన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పిఠాపురం మండలం మాదాపురం గ్రామంలో కొంతమంది గ్రామస్తులు కలిసి అక్కడి ఫీల్డ్ అసిస్టెంట్ పై పాడా కార్యాలయంలో అధికారులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది.పాడాకార్యాలయంలో వచ్చిన ఫిర్యాదుపై స్థానిక మండలాభివృద్ధి అధికారి చిన్నారావు ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు మాదాపురం గ్రామంలో గ్రామ సభ నిర్వహించి బహిరంగ విచారణ చేపట్టారు. ఉపాధి హామీ పనికి హాజరుకాని మరియు బయట పనులకు వెళ్లే వ్యక్తులకు ఫోటోలు తీసి మస్టర్లు వేస్తున్నారని, హాజరు నమోదు చేసే యాప్‌లో ఉన్న అవకాశాన్ని వినియోగించుకుని వ్యక్తుల వెనక వైపునుండి ఫోటో తీసి హాజరు నమోదు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదుదారులు ఆరోపించారు. హైదరాబాద్ మరియు ఇతర ప్రాంతాలకు వెళ్లిన వ్యక్తులకు కూడా ఇక్కడ ఉపాధి హామీ మస్టర్లుపడుతున్నాయని,నకిలీ మస్టర్లు వేసి డబ్బులు కాజేసేందుకు మాదాపురం గ్రామ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నరాల దుర్గకు గత ఏపీవో కొండలరావు, ప్రస్తుత ఏపీవో నాయుడులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ప్రస్తుతం కూడా అదే వరవడి కొనసాగుతుందని, మాదాపురం గ్రామ ఉపాధి హామీ పనుల్లో అవినీతి జరిగినట్టుగా తమదగ్గరఆధారాలు ఉన్నాయని, విచారణ పూర్తయ్యేంత వరకు ప్రస్తుత ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించి వేరే వారికి బాధ్యతలు అప్పగించాలని, లేకపోతే ఈ అవినీతి ఇదే విధంగా కొనసాగుతుందని ఫిర్యాదుదారులలో ఒకరైన బండి గంగారావు అధికారులను కోరారు. గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ నరాల దుర్గ అధికారులకు వివరణ ఇస్తూ... వారు ఆరోపించినట్టుగామూడుకోట్ల రూపాయలు పనులు అసలు జరగనేలేదని, అటువంటిది మూడు కోట్ల రూపాయల అవినీతికి అవకాశం ఎక్కడా...అనిప్రశ్నించారు.గ్రామసభజరుగుతుండగామరో ఫిర్యాదు దారుడైన వీరబాబు... ఆరుగురు పేర్లతో కూడిన మరో ఫిర్యాదును అందించారు. ఆరుగురు వ్యక్తులు 27 మార్చి 25 మరియు 30 ఏప్రిల్ 25 తేదీలలో బయట పనులకు వెళ్లి ఉన్నారని కానీ ఇక్కడ మస్ట ర్లు నమోదు అయినట్టు మాకు అనుమానం కలుగుచున్నదని, తనిఖీ చేసి నిజా నిజాలు తేల్చవలసిందిగా అధికారులను కోరారు. కాగా ఉపాధి హామీ పనులపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువైందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చాప కింద నీరులా సాగిపోతున్న ఈ వ్యవహారంపై పవన్ కళ్యాణ్ దృష్టి సారించి ప్రక్షాళన చేయాలని పలువురు కోరుతున్నారు.

### ఉపాధి పనుల్లో అవినీతి జరిగినట్టు ఫిర్యాదు వచ్చింది



పిఠాపురం మండలం మాదాపురం గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో అవినీతి జరిగినట్టుగా 15 మంది గ్రామస్తులు పాడా కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించి బహిరంగ విచారణ చేపట్టడం జరిగింది. ఫిర్యాదుదారులు ఎటువంటి ఆధారాలను తమకు చూపించలేదు. గ్రామసభలో జరిగిన పరిణామాలపై నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

(బి.చిన్నారావు)(పిఠాపురం మండల అభివృద్ధి అధికారి)

### ఉపాధిలో అవినీతిపై అధికారులకు,పవన్ కళ్యాణ్‌కు ఫిర్యాదు చేశాం...



మా గ్రామంలో ప్రతిరోజు 50నుంచి 60 నకిలీ మస్టర్లు వేస్తున్నారు.హైదరాబాద్ మరియు ఇతర ప్రాంతాలకు వెళ్లినవారికి కూడా ఇక్కడ మస్టర్లు పడుతున్నాయి.మాదాపురంగ్రామంలో ఉపాధి హామీ పనుల్లో అవినీతి జరిగినట్టుగా మాదగ్గర ఆధారాలు ఉన్నాయి.గత ఏపిఓ కొండలరావు,ప్రస్తుత ఏపీవో నాయుడు కూడా ఈఅవినీతిలో పాత్రధారులే.

బండి గంగారావు (ఫిర్యాదుదారు),
మాదాపురం గ్రామం,పిఠాపురం మండలం

## మానసిక ప్రశాంతతకు యోగ సాధనే అత్యుత్తమం : శ్రీ సద్గురు సచ్చిదానంద యోగి

– యూత్ రెడ్ క్రాస్ శిబిరంలో వాలంటీర్లకు యోగా శిక్షణ



**కాకినాడ,మేజర్‌న్యూస్** : స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ మరియు కాకినాడ శాఖ వారిచే యూత్‌రెడ్ క్రాస్ రాష్ట్రస్థాయి శిక్షణా శిబిరంలో రెండవ రోజు విద్యార్థులకు యోగశిక్షణ, ప్రథమ చికిత్స, విపత్తు నిర్వహణ వంటిఅంశాలపైఅవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీకళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు.ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటీ ఆధ్వర్యంలో నాలుగు రోజుల రాష్ట్ర స్థాయి సదస్సులో రెండవ రోజు ఉదయం విద్యార్థులకు యోగశిక్షణఇచ్చారు.ఈకార్యక్రమానికి విచ్చేసిన ఆది గురు యోగ పీఠం యోగా గురువులు శ్రీసద్గురు సచ్చిదానంద యోగి మాట్లాడుతూ మానసిక, శారీరక, దృష్టి సామర్థ్యాన్ని పెంచి గొప్ప వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి యోగాను మించిన సాధన మరొకటి లేదని అన్నారు. విద్యార్థుల లక్ష్యసాధనకు యోగ సాధనే సరైన మార్గమని పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తికి యోగ తన దినచర్యలో భాగం కావాలని, సరైన జీవన మార్గం ఎంచుకోవాలని, యోగా చేయడం వలన రోగాలను దూరం చేయవచ్చని తెలిపారు. ఓంకారంతో యోగా కార్యక్రమాన్ని ప్రారంభించి సూక్ష్మ వ్యాయామాలను, ప్రాణయామాలను తెలిపారు.రెడ్ క్రాస్ నోడల్ ఆఫీసర్, యోగా శిక్షకులు టి.తేజేశ్వరరావ విద్యార్థులచే ఏకాగ్రతకు సంబంధించిన యోగాసనాలు,సూర్య నమస్కారాలు, ధ్యానము అంటే అంశాలు ఈశిక్షణలో ఉంటాయని అన్నారు. ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ స్టేట్ చైర్మన్ వైడి రామారావుకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరంప్రథమచికిత్స, సిపిఆర్‌లపై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరాసరశిక్షణను ఇచ్చారు. మధ్యాహ్నం కార్యక్రమాలలో విపత్తు నిర్వహణపై సిహెచ్‌సత్య నారాయణ,జిల్లా అదనపు అగ్నిమాపక అధికారి సుబ్బారావుగారి ఆదేశాల మేరకు సాలిపేట అగ్నిమాపక కార్యాలయం నుండి లీడింగ్ ఫైర్ మెన్‌బి పింగళ్‌రావు, ఫైర్ మెన్ ఎం.నరేష్ అగ్ని ప్రమాదాలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణను ఇచ్చారు.ఈ శిబిరానికి విచ్చేసి తమ అమూల్యమైన సందేశాన్ని విద్యార్థులకు అందిస్తున్న శిక్షకులకు రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావు, కాకినాడ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ , ఆదిత్యడిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ, నోడల్ ఆఫీసర్ తేజేశ్వరరావు, కోఆర్డినేటర్లు ఎస్ దుర్గాదేవి, ఎస్ సత్యనారాయణ, ఎస్ మల్లేశ్వరరావు, వి.చిరంజీవి, వి నాగరాజు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉసులుమర్రు గ్రామంలో ఇంటింటికి డాక్టర్ కార్యక్రమం

– కానూరు పిహెచ్సి డాక్టర్ పి.తేజశ్రీ ఆధ్వర్యంలో సేవలు



**పెరవలి, మేజర్‌న్యూస్** : కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఉసులుమర్రు గ్రామం నందు మే మూడో తేదీ శనివారం ఇంటింటి డాక్టర్ కార్యక్రమం కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పి తేజశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి తేజశ్రీ ఆధ్వర్యంలో కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది గ్రామంలో ఇంటి ఇంటికి వెళ్లి గర్భిణీ స్త్రీలను, మంచం పట్టిన రోగులను, బాలింతలను పరీక్షలు చేసి వారికి కావలసిన మందులు ఉచితంగా అందించారు. తదుపరి ఉసులుమర్రు గ్రామంలో ఉన్న 12 మంది బోధకాలు వ్యాధి రోగులకు ప్రభుత్వం అందించిన టబ్బులు మగ్గులు సబ్బులు ఆయింట్మెంట్స్ టవల్స్ గ్రామ సర్పంచ్ శ్రీమతి వీరమళ్ళ నాగలక్ష్మి ద్వారా అందించినారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యులు డాక్టర్ పి తేజశ్రీ, సిహెచ్‌ఓజయమణి,సూపర్వైజర్ కె.వి నాగేశ్వరరావు, ఏఎన్ఎం సిహెచ్‌అక్కమ్మ,హెల్త్‌అసిస్టెంట్ జి దుర్గా ప్రసాద్,104 సిబ్బందిసిహెచ్ అరుణ,ఏఆసిఫ్,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార సామాగ్రి పంపిణీ

– సామాగ్రి పంపిణీ చేసిన చేయూత స్వచ్ఛంద సంస్థ



**పిఠాపురం, మేజర్ న్యూస్** : చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో... స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గర్భిణీ స్త్రీలకు మరియు రోగుల సహాయకులకు భోజన పంపిణీ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగిస్తున్నామని సంస్థ ప్రతినిధి యం.రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి లో సుదూర ప్రాంతాల నుండి గర్భిణీ స్త్రీలు వైద్య చికిత్స లకు వచ్చి సకాలంలో ఆహారం అందక ఆకలితో అలమటించడం గమనించి గత 5 సం.రాలుగా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద చేస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి కొనసాగింపుగా పిఠాపురం లో 45 రోజులు నుండి నిరంతరాయంగా భోజన పంపిణీ కార్యక్రమం కొనసాగించడం జరుగుతుందన్నారు. నిరుపేద గర్భిణులు పౌష్టికాహార లోపం వలన ప్రసవ సమయంలో రక్తహీనతతో ఇబ్బందులు గురికావడం జరగడం గమనించి చేయూత సంస్థ సభ్యుల సహకారంతో పౌష్టికాహార కిట్స్ పంపిణీ చేయడం జరిగిందనీ తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సుజాత, అభివృద్ధి కమిటీ చైర్మన్ బొజ్జ కుమార్, చేయూత పిఠాపురం అన్నదాన కమిటీ సభ్యులు కాకి రాంబాబు, పిఠాపురం ఇంచార్జి శ్రీమాన్, సంస్థ సభ్యులు గరగ రామ్ పిఠాపురం ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్‌పై అవగాహన



**పెద్దాపురం,మేజర్‌న్యూస్**:పెద్దాపురంశాఖా గ్రంథాలయం లో వేసవి శిక్షణా తరగతులలో భాగంగా గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహించారు.బుధవారం ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.వి.వెంకట్రావు విద్యార్థులకు భాషా భాగాలు, జనరల్ నాలెడ్జి గురించి తెలిపారు. జి.లక్ష్మీ నారాయణ తెలుగు వ్యాకరణం, కర్త, కర్మ, క్రియ, వాక్యాల నిర్మాణంగురించివివరించారు.ఈ కార్యక్రమం లో గ్రంథాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.